**ప్రజల మాట ప్రగతి బాట**

**ఎల్బీ నగర్ నియోజకవర్గం**

## శ్రీవారి బ్రహ్మోత్సవాలు



ఉత్సవమూర్తులకు అభిషేకాలు నిర్వహిస్తున్న పూజారులు

వనస్థలిపురం, అక్టోబర్ 19 : సచివాలయనగర్‌లోని పద్మావతీ సమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం స్వామివారి సన్నిధిలో హయగ్రీవ హోమం నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, తిరువారాధన, సహస్ర నామార్చన, సువర్ణ పుష్పార్చన, ఉత్సవ మూర్తులకు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం తిరువీధి ఉత్సవం, శ్రీవారి కల్యాణోత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పరమేశ్వర కాలనీ అధ్యక్షుడిగా యాదగిరిగౌడ్



నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, అక్టోబర్ 19 : హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని పరమేశ్వర కాలనీ నూతన కమిటీ అధ్యక్షుడిగా యాదగిరి గౌడ్ ఎన్నికైనట్లు కార్యవర్గ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఉపాధ్యక్షుడిగా ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వెంకన్నగౌడ్, సభ్యులుగా చంద్రరెడ్డి, నరేశ్‌కుమార్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు హయత్‌నగర్ కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కమిటీ సభ్యులకు ఆయన శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.

## బతుకమ్మ ఉత్సవాలపై అవగాహన పెంచుకోవాలి



రాజిరెడ్డికాలనీలో బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న కాలనీవాసులు

చంపాపేట, అక్టోబర్ 19: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమైన బతుకమ్మ ఉత్సవాలపై యువత అవగాహన పెంచుకోవాలని కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి తెలిపారు. చంపాపేట డివిజన్ పరిధి రాజిరెడ్డినగర్‌కాలనీలోని సాయిబాబా ఆలయ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన బతుకమ్మ సంబురాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బతుకమ్మ ఉత్సవాలకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి,కాలనీవాసులు సాయిరాం, నాయకులు శివ, గౌతమ్‌రెడ్డి, అరవింద్, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE:: RANGA REDDY DIST. AT : L.B. NAGAR**
**I.A. NO. 212 OF 2023**
**IN**
**O.S. No. 278 OF 2016**
**Between:**
A.V. Pulla Rao
… Petitioner/Defendant
AND
Smt. M. Manjula, W/o. Krishna Rao, Aged about 48 years, Occ: House Wife, R/o: Flat No. 301, Sai Vihar apartment,H. No. 1-5-995, Maruthi Nagar, Kothapet, Hyd
… Respondent/Plaintiff
To
Smt. M. Manjula, W/o. Krishna Rao, Aged about 48 years, Occ: House Wife, R/o: Flat No. 301, Sai Vihar apartment, H. No. 1-5-995, Maruthi Nagar, Kothapet, Hyd.
Take notice that the above mentioned Petitioner/ Defendant filed I.A. NO. 212 of 2023 in O.S. No. 278 of 2016 to set aside the exparte decree dated: 19-09-2016. And you may appear before the Hon'ble Court on 06.11.2023 at 10.30 am either in person or by an advocate duly instructed by you failing which the matter will be decided on merits.
**(BY ORDERS OF THE COURT)**
Sd/- **G. VASANTHA RAYUDU,** Advocate
Flat No. 16, Surya Complex, Durganagar Colony, Panjagutta, Hyderabad - 82.
**Counsel for the Petitioner/Defendant**

# వాకర్స్ సమస్యలను పరిష్కరిస్తా..

• బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



హరిణ వనస్థలి నేషనల్ పార్కులో మార్నింగ్ వాకర్స్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, అక్టోబర్ 19: హరిణ వనస్థలి నేషనల్ పార్కులో మార్నింగ్ వాకర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీఆర్ఎస్ ఎల్బీ నగర్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఉదయం ఆటోనగర్‌లోని హరిణ వనస్థలి నేషనల్ పార్కులో పర్యటించిన ఆయన వాకర్స్‌తో సమావేశమై సమస్యలను తెలుసుకున్నారు. పార్కులో యోగా చేసుకునేందుకు ఏర్పాటు చేసిన షెడ్డును విస్తరించాలని వాకర్స్ కోరారు. స్పందించిన ఎమ్మెల్యే షెడ్డును విస్తరించడంతోపాటు ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. పార్కులోని కొన్ని స్థలాలను తప్పుడు ధృవీకరణ పత్రాలు సృష్టించి దళారులు అమ్ముకున్నారని, దళారుల పట్ల జాగ్రత్తగా ఉండాలని పార్కు స్థలాలను కొని మోసపోవద్దని వాకర్స్‌కు సూచించారు. నియోజకవర్గంలో ఎనభై శాతం సమస్యలను పరిష్కరించామని, పెండింగ్ పనులను త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని చెరువులను సుందరీకరించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించామన్నారు. మురుగునీటి శుద్ధి కోసం ఎస్‌టీపీ ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తామన్నారు. బండ్లగూడ ఆనంద్‌నగర్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి గెలిపించాలని ఆయన వాకర్స్‌ను కోరారు. వచ్చే ఎన్నికల్లో సుధీర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వాకర్స్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, నాయకులు జగదీశ్‌యాదవ్, విజయభాస్కర్‌రెడ్డి, రాకేశ్‌రెడ్డి, అశోక్‌యాదవ్, భాస్కర్‌యాదవ్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు విక్రమ్‌రెడ్డి, విద్యాసాగర్‌రావు, ఉపేందర్‌రావు, కృష్ణగౌడ్, భిక్షపతియాదవ్, మహేందర్ రెడ్డి, నరేందర్‌గుప్తా, మల్లేశ్, గోపినాయక్, జగన్‌రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికే ఎస్సీ ఉప కులాల మద్దతు

• సమావేశంలో తీర్మానించిన ఎస్సీ 59 ఉపకులాల నాయకులు



సమావేశంలో పాల్గొన్న దళిత నాయకులు

వనస్థలిపురం, అక్టోబర్ 19 : ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికే తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని ఎస్సీ 59 ఉపకులాల సమావేశం తీర్మానించింది. గురువారం సాహెబ్‌నగర్ కల్యాణమండపంలో దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో 59 కులాల నాయకులు సమావేశం గంగం శివశంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాయకుల అభిప్రాయాలను తెలుసున్నారు. అభివృద్ధి, సంక్షేమం సక్రమంగా అందాలంటే సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలని పేర్కొన్నారు. ఐదేళ్లుగా ఎల్బీనగర్‌లో జరుగుతున్న అభివృద్ధి ఊహకందని దని, ఏ అవకాశమొచ్చినా దళితులకు సుధీర్‌రెడ్డి అండగా ఉంటున్నారని, సీఎం కేసీఆర్ దళితుల అభ్యున్నతికి చేపడుతున్న కార్యక్రమాలు దేశంలో ఎక్కడా లేవని పలువురు పేర్కొన్నారు. అనతరం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి తాము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు తీర్మానించారు.

సమావేశంలో దళిత సంఘాల నాయకులు తూర్పాటి చిరంజీవి, అడాల రమేశ్, జోగు రాములు, శివశంకర్, స్వామి, యాదగిరి, శ్రీధర్, శ్రీనివాస్, జలంధర్, భిక్షపతి, రాజు, శంకర్, బైండ్ల భిక్షపతి, గౌరీశంకర్, కృష్ణ, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి పూజలు



సహారాస్టేట్స్‌కాలనీలో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న రాపోలు విశ్వనాథం, శ్రీకాంత్ తదితరులు



శ్రీసాయినగర్‌కాలనీలోని శ్రీదుర్గాదేవి ఆలయంలో స్వర్ణకవచం రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు

హయత్‌నగర్, అక్టోబర్ 19 : డివిజన్ పరిధిలోని రాజప్పనగర్‌లో కాలనీవాసులు ఏర్పాటు చేసిన అమ్మవారిని గురువారం కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రవణ్‌కుమార్, శ్రీకాంత్, బీజేపీ నాయకులు సత్యనారాయణ, అరుణ్, కాలనీవాసులు పాల్గొన్నారు.



త్రిశక్తి దేవస్థానంలో అన్నపూర్ణ దేవి అలంకారంలో దర్శనమిస్తున్న సరస్వతీ అమ్మవారు

## భక్తిశ్రద్ధలతో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు



విజయశ్రీకాలనీలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న మహిళలు

మన్సూరాబాద్/వనస్థలిపురం, అక్టోబర్ 19: దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను మన్సూరాబాద్ డివిజన్ పరిధి ఘనంగా నిర్వహిస్తున్నారు. సహారాస్టేట్స్‌కాలనీలో దుర్గాదేవి మండపంలో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీదుర్గాదేవిని స్వర్ణకవచం రూపంలో అలంకరించారు. మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, సామ రంగారెడ్డి, శ్రీకాంత్ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రాపోలు విశ్వనాథం, విజయ, మహేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మహేశ్‌రెడ్డి పాల్గొన్నారు. విజయశ్రీకాలనీలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. పూజల్లో ఆలయ కమిటీ చైర్మన్ చీర్కనర్సిరెడ్డి, శ్యామ్ సుందర్‌రెడ్డి, లోకేశ్‌గౌడ్, నరసింహారెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు. శ్రీసాయినగర్‌కాలనీలోని దుర్గాదేవి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ గణేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో పూజలు చేశారు.

### అన్నపూర్ణదేవిగా అమ్మవారు

హరిహరపురం కాలనీలోని త్రిశక్తి అమ్మవారల దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం మహా సరస్వతిదేవి అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకారంలో, మహాలక్ష్మిదేవి ధాన్యలక్ష్మీదేవి అలంకారంలో, మహాదుర్గాదేవి కాత్యాయనిదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. పూజల్లో దేవస్థానం చైర్మన్ విజయ్‌కుమార్, మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఎన్.నారాయణరెడ్డి, రవీంద్రకుమార్, రజిత, ఈశ్వర్‌రావు, స్వతంత్ర్యరెడ్డి, రవీంద్రారెడ్డి, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ శ్రీబాలాజీనగర్ సాయిబాబా ఆలయంలో ముడుపు సందీప్‌రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారి మండపాన్ని ఏర్పాటు చేశారు. గురువారం భక్తులకు అన్నదానం చేశారు. కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



బాలజీనగర్‌కాలనీ మండపంలో అమ్మవారి పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి